ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755


మహిళా దినోత్సవ ప్రత్యేకం

శ్రీసిటీ ప్రతినిధి

'ఆకాశంలో సగం' అన్నది ఒక ఆకాంక్ష, వివక్ష, స్త్రీ నిరసన స్వరం. అణచివేతపై ధిక్కార నినాదం.

'అవనిలో సగం' అన్నది ఒక నిజం. ప్రపంచ జనాభాలో పురుషులకన్నా స్త్రీల సంఖ్యే అధికం.

అయినా సకల రంగాల్లోనూ, సకల అంశాల్లోనూ చిన్నచూపు. చులకనభావం. అనుమానం.. అవమానం.. నీడలా వెంటాడే వాస్తవం. మనుధర్మం పేరుతో సాగిన వందల యేళ్ల వివక్ష ఇంకానా.. ఇకపై చెల్లదంటూ ఆడవాళ్లు పిడికిళ్లెత్తి నిరూపిస్తున్నారు. ఎక్కడైనా..ఎప్పుడైనా.. ఏ పనిలో అయినా తగ్గం అంటూ సవాలు విసురుతున్నారు. పార్లమెంటు సహా ఏ చట్ట సభల్లోనూ లేని సమాన భాగస్వామ్యాన్ని పరిశ్రమల్లో సాధించి నిరూపించారు. అందుకు సాక్ష్యమే తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ. దేశంలోనే అత్యద్భుత ఫలితాలను రాబట్టిన శ్రీసిటీ ప్రత్యేక ఆర్థిక మండలిలో 220 పరిశ్రమలున్నాయి. వీటిలో 59 వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో 30 వేల మందికి పైగా మహిళలే కావడం శ్రీసిటీ ప్రత్యేకత. మెట్రో రైళ్ల మొదలు, కోల్గేట్ బ్రష్‌ల దాకా మహిళల చేతుల్లో ఇక్కడ రూపుదిద్దుకుంటున్నాయి.



స్త్రీసిటీగా ఇలా మారింది...

మహిళా సాధికారతకు శ్రీసిటీ సజీవ నిదర్శనం. ఆర్థిక స్వావలంబన గల స్త్రీలు లింగ వివక్షను ప్రశ్నిస్తారు. అణచివేతను ఎదుర్కొంటారు. ఆత్మాభిమానంతో వ్యవహరిస్తారు. అన్నింటికన్నా ముఖ్యంగా తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు పరుస్తారు. సత్యవేడు, వరదయ్యపాళెం, తడ, సూళ్లూరు పేట ప్రాంతాల్లోని మహిళల జీవనశైలిలో వచ్చిన మార్పే ఇందుకు సాక్ష్యం. మగవాళ్లలా సంపాదించినదంతా తాగుడుకు తగలేయరు. ప్రతి రూపాయినీ అపురూపంగా కుటుంబం కోసం ఖర్చు చేస్తారు. ఈ ఆత్మవిశ్వాస భాగస్వామ్యం శ్రీసిటీ పరిధిలోని అనేక గ్రామాల రూపురేఖల్లోనే మార్పునకు కారణం అవుతోంది. స్త్రీలు సునిశితంగా, మరింత దీక్షగా, శ్రద్ధగా, నైపుణ్యంతో పనిచేస్తారు. సవాలక్ష పనులు ఏకకాలంలో చేసే స్కిల్ స్త్రీలకు కుటుంబం నేర్పింది. ఇదే పరిశ్రమలకు ప్రయోజనకర అంశంగా మారింది. ఉత్పాదకతనూ, నాణ్యతనూ పెంచింది. దీంతో స్థానిక మహిళలకు అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమల్లోకి తీసుకుంటున్నారు. పల్లెలను పరిశ్రమల్లోకి ఒక ప్రవాహంలా ఇప్పుడు స్త్రీలు వస్తున్నారు. భారతదేశ పారిశ్రామిక చిత్రపటంలోనే ఒక విభిన్నమైన స్థానాన్ని ఆడవాళ్ల శ్రీసిటీకి సాధించి దానిని స్త్రీ సిటీగా మార్చేశారు. ఇప్పుడీ పారిశ్రామిక మండలి సిరిసిటీగా విలసిల్లడానికి స్త్రీల భాగస్వామ్యమే ప్రధానంగా మారింది.

కదిలే మహిళా శక్తి

పరిశ్రమల బస్సుల్లో, ఆటోల్లో యూనిఫారాల్లో ఆడవాళ్ల సమూహాలుగా కదిలిపోయే అరుదైన దృశ్యం ఇక్కడ కనిపిస్తుంది. బొమ్మలు తయారు చేసే సంస్థ పాల్స్ ఫ్లష్‌లో 95 శాతం ఆడవాళ్లే ఉన్నారు. ఎంఎస్ఆర్ గార్మెంట్స్‌లో 92 శాతం స్త్రీలు పనిచేస్తున్నారు. బ్లూస్టార్‌లో 600మంది ఉద్యోగులుంటే 300మంది మహిళలే. భారత్ ఎఫ్ఐజీ (ఫాక్స్‌కాన్ గ్రూప్) మొబైల్ తయారీ కంపెనీలో 5,000మంది ఉంటే 4,500మంది మహిళలు, జెన్ లినెన్‌లో 550మంది ఉద్యోగుల్లో 380మంది మహిళలున్నారు. 350 మంది చేసే ఎవర్టన్ టీలో 330మంది మహిళలే ఉన్నారు.

ఈ పరిశ్రమల్లో అందరూ స్త్రీలే

కొన్ని పరిశ్రమల్లో అయితే కేవలం మహిళలు మాత్రమే పనిచేస్తుండడం మరీ విశేషం. స్థానిక మహిళలకు ఇదొక వరంగా మారింది. కోల్గెట్ (టూత్ బ్రష్‌లు), ఎవర్టన్ టీ, క్యాడ్బరీ చాక్లెట్లు, జెన్ లెనిన్ (సింథటిక్ ఫైబర్ పరుపులు, దిళ్ళు, దుప్పట్లు), ఎంఎస్ఆర్ గార్మెంట్స్ (సూట్లు), ఫాక్స్‌కాన్ (మొబైల్ ఫోన్లు), బ్లూస్టార్, డైకిన్, హావెల్స్ (ఎయిర్ కండిషనర్లు), ఆల్‌స్టమ్ (మెట్రో రైళ్ల)లో మహిళా కార్మికుల పాత్ర ప్రముఖమైనది.

చెల్లెళ్లను చదివిస్తున్నా

మా తల్లిదండ్రులకు ముగ్గురు ఆడ సంతానం. మా నాన్నది చిన్న ప్రైవేటు ఉద్యోగం. నేను పెద్ద దానిని. నేను 12వ తరగతి వరకు గురుకుల పాఠశాలలో చదివా. ఆపై సూళ్లూరుపేటలో ఓ ప్రైవేటు కళాశాలలో బీ ఫార్మసీ పూర్తిచేశా. వెంటనే శ్రీసిటీలోని క్యాడ్బరీ కంపెనీలో ఉద్యోగంలో చేరి నాలుగేళ్లు పని చేశా. ఆపై నా చదువుకు తగ్గ ఉద్యోగం దొరకడంతో ప్రస్తుతం ఎక్సలెంట్ ఫార్మా పరిశ్రమలో క్వాలిటీ డివిజన్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌గా ఏడాదిగా పని చేస్తున్నా. నా సంపాదనతో నా ఇద్దరి చెల్లెళ్ల చదువుకు ఆసరాగా నిలిచా. ఒకచెల్లి పెళ్లికి రూ.5 లక్షలు సాయం చేయగలిగా.

- సౌజన్య, సూళ్లూరుపేట

పరిశ్రమల్లోనూ సగం

ఊరి దగ్గరే ఉద్యోగం

మాది వరదయ్యపాలెం రైతు కుటుంబం. బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదివా. చదువు పూర్తయ్యే సమయంలోనే పెళ్లి, ఆపై ఇద్దరు పిల్లలు. ఇక కుటుంబానికి దూరంగా నగరాలకు వెళ్లి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే అవకాశం లేదు. అయితే గ్రామానికి అతి సమీపంలో శ్రీసిటీ రూపంలో మరో అవకాశం వచ్చింది. మొదట తోహాకు స్టీల్స్, ప్రస్తుతం వీఆర్‌వీ పరిశ్రమలో ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నా.

- బి.మనీష, వరదయ్యపాళెం



మెట్టినింటికి వచ్చినా..

టెక్స్‌టైల్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ చేసిన నేను పెళ్లికి ముందు చెన్నై పరిసరాల్లో ఉద్యోగం చేసేదానిని. పెళ్లి తర్వాత అక్కడ ఉద్యోగం మానేసి సత్యవేడు వచ్చా. మెట్టినింటికి వచ్చాక భర్త, అత్తమామల ప్రోత్సాహంతో సమీపంలోనే శ్రీసిటీ జెన్‌లెనిన్ వస్త్ర పరిశ్రమలో సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగం లభించింది. రెండేళ్లుగా పని చేస్తున్నా.

- మీనాక్షి, సత్యవేడు

ఇద్దరం ఇక్కడే..

నేను బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చేసి గతంలో ఉత్తర భారత్‌లోని రెండు ప్రాంతాల్లో పని చేశా. నా భర్త శ్రీసిటీలో మొండెలెజ్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్న కారణంగా ఈ ప్రాంతానికి వచ్చి నాలుగేళ్లుగా జెన్‌లెనిన్ వస్త్ర పరిశ్రమలో క్వాలిటీ డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్నా.

- సుస్మిపల్లవి సాహు, ఒడిశా

పట్టాలిస్తామని పిలిచి పార్టీ కండువాలు కప్పేశారు!



ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో పార్టీ కండువాలతో గ్రామస్తులు (మార్క్ చేసిన వ్యక్తి వీఆర్వో గోవిందరాజులు)

కుప్పం, మార్చి 7: ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం అని పిలవడంతో పోలోమంటూ చెక్కునత్తం సభకు జనం పరుగులు తీశారు. వైసీపీ రంగులతో ఆ ప్రభుత్వం కార్యక్రమం సందడిగా కనిపించింది. సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి మొదలు మండల వైసీపీ కన్వీనర్ దాకా బారెడు పొడుగున పేర్లు చెక్కిన శిలాఫలకం నిలబెట్టారు. ప్రసంగాలు మొదలయ్యాయి. సహజంగానే నాయకులు ఊదరగొట్టేశారు. ఎప్పుడెప్పుడు పట్టా కాయితాలు పట్టుకుని వెళ్లిపోదామా అని జనం నీరసంగా ఎదురు చూశారు. కొద్ది మందిని పిలిచి ఇళ్లపట్టాలు అందజేశారు. ఆ తర్వాత అందరినీ ఒకేసారి స్టేజీ మీదకి రమ్మని పిలిచారు. ఒకేతూరి పట్టాలు ఇస్తారేమో అని జనం తోసుకుంటా తొక్కుకుంటా స్టేజీ ఎక్కేశారు. చేతిలో పట్టాకాయితాలు పెట్టలేదుగానీ, అందరి మెడల్లో వైసీపీ కండువాలు వేసేశారు. ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ సంఘటన గురించి 'వైసీపీ తీర్థం పుచ్చుకున్న లెక్కుమిక్కిలి కుటుంబాలు' అనే ట్యాగ్‌తో సోషల్ మీడియాలో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. ప్రభుత్వ కార్యక్రమం కాస్తా పార్టీ కార్యక్రమంగా మారిపోవడంతో వీఆర్వో గోవిందరాజులు గ్రూప్ ఫొటోలో కనిపించకుండా మొహం దాచుకునేందుకు నానా తంటాలు పడ్డా సాధ్యం కాలేదు పాపం. పట్టాలిస్తామని పార్టీ కండువాలు కప్పడాన్ని ఖండిస్తూ తెలుగు యువత నాయకులు చెక్కునత్తం మణి, బూత్ ఇన్‌చార్జి కనకరాజ్ గురువారం శిలాఫలకం దగ్గరకు వెళ్లి నిరసన తెలిపారు.

కుప్పానికి కృష్ణా జలాలు ఇవేనా?



రాజుపేట హంద్రీ-నీవా కాలువగేట్ వద్ద నిశ్చలనంగా జలాలు



గేట్ దిగువ భాగంలోని కాలువలో మొలిచిన గడ్డి

రామకుప్పం, మార్చి 7: అందరూ అనుకున్నట్టే జరిగింది. కుప్పానికి కృష్ణా జలాలు ఇచ్చేశామంటూ ఫిబ్రవరి 26న సీఎం జగన్ చెప్పిన మాటలు నిజమయ్యే అవకాశం ఆవగింజంతైనా లేదని తేలిపోయింది. రామకుప్పం మండలం రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువ గేటు ఎత్తి మరీ కుప్పం నియోజకవర్గానికి కృష్ణాజలాలను సీఎం విడుదల చేశారు. రెండు రోజులు గడవక ముందే కాలువలో జలప్రవాహం తగ్గిపోయింది. జనం, మీడియా గగ్గోలు పెట్టడంతో స్పందించిన అధికారులు నిజనిర్ధారణ పేరిట ఒక ప్రకటనను విడుదల చేశారు. రాజుపేట నుంచి కిలోమీటరు సమీపంలోని మద్దికుంట చెరువును జలాలతో నింపి, అక్కడి నుంచి నాగసముద్రం చెరువు, మణీంద్రం చెరువుల మీదుగా కెంచనబల్ల తోట్ల చెరువుకు జలాలు చేర్చే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. అయితే మద్దికుంట చెరువు నిండి మొరవ పోకుండానే, కాలువ గేటు మూసివేసి, జలాలను అత్తికుప్పం వీరాశీచెరువుకు వదిలారు. మద్దిచెరువుకు నీళ్లు చేరకుండా నాగసముద్రం, మణీంద్రం, తోట్లచెరువులను ఎలా నింపుతారన్నది అర్థం కాలేదు. ఒక వేళ వీరాశీచెరువు నుంచి పంపుదామనుకున్నా సాధ్యమయ్యేపని కాదు. కారణం వీరాశీచెరువు నుంచి మణీంద్రం చెరువుకు జలాలు వెళ్లే వంక ఎక్కడికక్కడ ఆక్రమణలకు గురై పూడ్చివేతకు గురైంది. వంక భూముల్లో పంటలతో పాటు పలు కుబడి కలిగిన పెద్దలుమామిడి చెట్లను నాటేశారు. మద్దికుంటకు జలాలను ఆపేసి, అత్తికుప్పం చెరువుతో పాటు శాంతిపురం మండలం జీడిగుట్ల వద్ద గల చిట్టేవానివంక వైపు కూడా జలాలను అధికారులు మళ్లించారు. దీంతో అన్ని చెరువులను నింపేస్తున్నారంటూ వైసీపీ కార్యకర్తలు హంద్రీ-నీవా కాలువల్లో దిగి వీడియోలు తీసి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. నిజానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాలువకు దగ్గరగా ఉన్న ఒకటి రెండు చెరువులకు కొన్ని నీళ్లు మళ్లించి, ఆ తర్వాత ఎంతదూరం వెళితే అంతదూరం కాలువలో జలాలను పారించాలని అనుకున్నా రెండు రోజులుగా రాజుపేట వద్ద గల హంద్రీ-నీవా కాలువలో జలప్రవాహం ఆగిపోయింది. గేటు ఎగువ భాగంలో అడుగంటి ఎండిపోయి కనిపిస్తోంది. దిగువ భాగంలో కాలువ ఎండిపోయి పచ్చిక మొలిచింది.



గేట్ ఎగువ భాగంలో అడుగంటిన జలాలు

టీడీపీ- జనసేన శ్రేణులకోసం లీగల్ సెల్

చిత్తూరు సిటీ, మార్చి 7: టీడీపీ- జనసేన నేతలు, కార్యకర్తలకు న్యాయసహకారం అందించేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు టీడీపీ కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటన విడుదల చేశాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ-జనసేన శ్రేణులపై అధికార పార్టీ తప్పుడు కేసులు పెట్టి భయాందళనకు గురిచేసే అవకాశం ఉందని వారు అనుమానిస్తున్నా రు.ఈ క్రమంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అపరిచితులెవరైనా ఫోన్లు చేసి బెదిరించినా, ఎక్కడికైనా రావాలని పిలిచినా లీగల్ సెల్ నెంబరు 73062 99999కు ఫోన్‌చేసి సహాయం తీసుకోవాలని ఆ ప్రకటనలో సూచించారు.

ఇంటర్ పరీక్షల్లో ఐదుగురు డీబార్

చిత్తూరు(సెంట్రల్), మార్చి 7: ఇంటర్మీడియట్ పరీక్షల్లో గురువారం మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ఐదుగురు విద్యార్థులను డీబార్ చేసినట్లు డీవీఈవో సయ్యద్ మౌల తెలిపారు. ద్వితీయ ఇంటర్‌లోని మ్యాథ్స్ 2ఏ,బాటనీ 2, సివిక్స్ 2 పరీక్షలు జరిగాయి. మొత్తం 14,408 మంది విద్యార్థులకు గాను 13584 మంది హాజరుకాగా, 824 మంది గైర్హాజరయ్యారు. బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నలుగురు, ఎస్ఆర్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకరు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు సీసీ పుటేజ్‌ల ద్వారా తెలుసుకుని, కేంద్రాన్ని విజిట్ చేసి డీబార్ చేసినట్లు డీవీఈవో పేర్కొన్నారు.

జిల్లాకు చేరిన టెన్త్ సెకండ్ సెట్ ప్రశ్నపత్రాలు

జిల్లాలో ఈనెల 18 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సెకండ్ సెట్ ప్రశ్నపత్రాలు గురువారం చిత్తూరుకు చేరాయి. డీఆర్వో పుల్లయ్య ఆధ్వర్యంలో సీల్ తెరచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. అక్కడి నుంచి 11 రూట్ల ద్వారా 33 పోలీసు స్టేషన్లకు తరలించి స్టేషన్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు డీఈవో దేవరాజు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చాముండేశ్వరి తెలిపారు.

జనసేనలోకి ఎమ్మెల్యే ఆరణి

- వెంట పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు

చిత్తూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అసంతృప్త ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేనలో చేరారు. మంగళగిరిలో గురువారం జనసేనాని పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీ కండువా వేసుకున్నారు. వైసీపీ నుంచి ఎమ్మెల్యే టికెట్ రాకపోవడం, అధిష్ఠానం రాజ్యసభ ఇస్తానని చెప్పి కూడా మాట తప్పడం.. వంటి కారణాలతో ఆరణి ఇటీవల పవన్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుధవారం చిత్తూరులో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి తన ఆవేదనను, వైసీపీలో తనకు జరిగిన అవమానాలను చెప్పుకున్నారు. వైసీపీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే పదవిలో మాత్రం కొనసాగుతానని ప్రకటించారు. ముందుగా ప్రకటించినట్లే ఆయన గురువారం జనసేనలో చేరారు. ఆయనతో పాటు చిత్తూరు కార్పొరేటర్లు శ్రీకాంత్, ఏకే రవి, సునీత, పూర్ణచంద్రతో పాటు ఎస్ఆర్‌పురం మండలం పుల్లూరు సర్పంచి భర్త పవన్, ఐరాల మండలానికి చెందిన సర్పంచి లోకేష్ తదితరులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.



పవన్‌తో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు

జగనన్నా.. ఇంకా జీతాలు పడలేదన్నా...!

- 20శాతం ఉద్యోగుల ఎదురుచూపులు

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 7: మార్చి నెల మొదలై ఏడు రోజుల దాటింది. గురువారం సాయంత్రం వరకు చాలామంది ఉద్యోగులకు జీతాలు పడలేదు. 96 ప్రభుత్వ శాఖల్లో 22,748 మంది ఉద్యోగులతో పాటు వలంటీర్లు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, ఇతరత్రా ఉద్యోగులు మరో 13వేల మందికి పైగా పనిచేస్తున్నారు. 16,742 మంది ఉపాధ్యాయులు అదనం. కొన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా జీతాలు పడలేదు. ప్రతి నెలా ఒకటి - రెండు తేదీల్లో ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో పడాల్సిన జీతాలు 7వ తేదీ వచ్చినా 20 శాతం మందికి వేతనాలు అందలేదు. జిల్లాలోని 12,505 మంది పెన్షనర్లకు మాత్రం ఈనెల 4వ తేదికల్లా పెన్షన్లు పడ్డాయి. మహాశివరాత్రికైనా జీతాలు వస్తాయని ఎదురు చూసిన ఉద్యోగుల్లో చాలా మంది నిరాశచెందారు. ఇక, బ్యాంకులకు మూడు రోజుల సెలవు కావడంతో సోమవారంపైనే జీతాలు జమయ్యే పరిస్థితి ఉంది.





గాయని పి. సుశీలకు డాక్టరేట్ అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్



గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకుంటున్న విద్యార్థినులు

లింగ సమానత్వంతోనే
దేశానికి విశ్వ గురుస్థానం

పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 7:లింగ సమానత్వం సాధించడం ద్వారానే మన దేశం విశ్వ గురువుగా నిలవడానికి అవకాశం కలుగుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అభిప్రాయపడ్డారు. తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఛాన్సలర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ లింగ సమానత్వమనేది మహిళా సాధికారతకు సంబంధించిన అంశం మాత్రమే కాదనీ, ఇది దేశాభివృద్ధితోనూ ముడిపడి ఉన్న విషయమని చెప్పారు. లింగ సమానత్వపు అంతిమ లక్ష్యం స్త్రీ, పురుషులు సమాన హక్కులు పొందడమే అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి పద్మావతి యూనివర్సిటీ దోహదం చేస్తోందని కితాబిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇస్రో రిటైర్డు శాస్త్రవేత్త మంగళమణి మాట్లాడుతూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా తాము ఎంచుకున్న రంగంలో రాణించే అవకాశం మహిళలకు ఉంటుందన్నారు.తాను టెక్నాలజీ వైపు ఆసక్తి పెంచుకోవడానికీ, ఇస్రో శాస్త్రవేత్తగా రాణించడానికీ తల్లిదండ్రుల ప్రోత్సాహం, దేవుడి దయతో పాటు ఆత్మ స్థైర్యం చాలా ఉపయోగపడిందన్నారు.అంటార్కిటిక్ ఎక్స్‌పెడిషన్ కోసం 400 రోజుల ప్రయాణంలో ఎన్నో సవాళ్ళు ఎదుర్కొన్నానని గుర్తు చేసుకున్నారు.ఓ మహిళగా ఈ సమస్యలన్నింటినీ ఆత్మ స్థైర్యంతోనే పరిష్కరించుకున్నానన్నారు.వీసీ ప్రొఫెసర్ భారతి, మాట్లాడుతూ పి.సుశీల వంటి అద్వితీయమైన గాయనికి గౌరవ డాక్టరేట్ అందించడం మహిళా యూనివర్సిటీకి గర్వకారణమన్నారు. ఈ తరం విద్యార్థినులు సుశీల చేసిన కృషి నుంచీ స్ఫూర్తి పొందాలని సూచించారు. మహిళాభివృద్ధిలో నాలుగు దశాబ్దాలుగా తన వంతు కృషి చేస్తున్న పద్మావతి వర్సిటీ జాతీయ, అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలతో ఒప్పందాలు చేసుకొని బోధన, పరిశోధనల్లో పరస్పరం సహకరించుకుంటున్నట్టు తెలిపారు.అనంతరం ప్రముఖ గాయని పి. సుశీలకు గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గౌరవ డాక్టరేట్, ధృవీకరణ పత్రం, జ్ఞాపికతో సుశీలను సత్కరించారు. ప్రతిభ కనబరిచిన 57 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. సైన్స్ విద్యార్థినులు 30మంది, ఆర్ట్స్ విద్యార్థినులు 21మంది, ఇంజనీరింగ్ విద్యార్థినులు ఆరుగురు బంగారు పతకాలు స్వీకరించగా 12 మంది ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులు పుస్తక బహుమతులు అందుకున్నారు. నలుగురు ఆర్ట్స్, ఇంజనీరింగ్ విద్యార్థులు నగదు బహుమతులు పొందారు.పీహెచ్‌డీలు 86మందికి, ఇద్దరికి ఎంఫిల్, పీజీ పట్టాలు 771మందికి, డిగ్రీ పట్టాలు 872మందికి, దూరవిద్యకు సంబంధించిన డిగ్రీలు 72మందికి, పీజీ పట్టాలు 50 మందికి అందజేశారు.

టీడీపీకి నో పర్మిషన్

● వైసీపీకి మాత్రం నో అబ్జక్షన్

చిత్తూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సమీపిస్తున్నా కొంతమంది అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా.. ప్రతిపక్షాలకు ఇబ్బందులు పెడుతున్నారు. తాజాగా గుడిపాలలో జరిగిన ఓ ఘటనే నిదర్శనం. గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా నరహరిపేట జడ్పీ హైస్కూల్ మైదానం ఉంది. ఇక్కడ జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామని టీడీపీ నాయకులు ఎంపీడీవోను కోరారు. ఆ స్థలం తన పరిధిలో లేదని ఆయన చెప్పారు. దీంతో అనుమతి కోసం జడ్పీ సీఈవో గ్లోరియాకు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రానందున మైదానంలో సభ ఏర్పాటుకు అనుమతివ్వాలని, ఒకవేళ కోడ్ ఉన్నా అనుమతితో సభలు నిర్వహించుకోవచ్చనే విషయాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల సంఘం సూచనల్ని దరఖాస్తుకు జత చేశారు. అయినా జడ్పీ సీఈవో గ్లోరియా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పేరుతో అనుమతివ్వలేదు. దీంతో టీడీపీ నాయకులు చేసేదేమీలేక వసంతాపురం టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా స్థలంలో జయహో బీసీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంతవరకు బానే ఉన్నా.. అదే హైస్కూల్ మైదానంలో వైసీపీ నాయకులు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు మాత్రం అధికారులు అనుమతులిస్తున్నారు. అసలు ఎలాంటి అనుమతిలేకుండానే సమావేశాలు నిర్వహించారన్న ఆరోపణలున్నాయి. రెండు నెలల కిందట విజయానందరెడ్డి ఇదే మైదానంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించి దుస్తుల పంపిణీ చేపట్టారు. అప్పుడు అధికారులకు నిబంధనలు గుర్తుకు రాలేదు. ఇక, ఈ నెల 11న కూడా ఇక్కడే మరో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వైసీపీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం స్థలాన్ని పరిశీలించారు. టీడీపీ విషయంలో అనుమతులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే అధికారులు, వైసీపీ కార్యక్రమాలకు అభ్యంతరం చెప్పకపోవడం విమర్శలకు తావిస్తోంది.

భార్యపై అనుమానంతో హత్య



మృతిచెందిన శెల్వి

గుడుపల్లె, మార్చి 7: తాగుడుకు బానిసై భార్యపై అనుమానం పెంచుకున్నాడు. ఆమెను వేధించి.. హతమార్చిన ఘటన గురువారం గుడుపల్లె మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. ఓఎన్ కొత్తూరు పంచాయతీ తల్లిఅగ్రహారానికి చెందిన బేటరాయన్ (44)కు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా కొలిగూరుకు చెందిన శెల్వితో 17 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. బేటరాయన్ కూలి పనులతో జీవనం సాగించేవాడు. తాగుడుకు బానిసై నిత్యం భార్యతో గొడవ పడేవాడు. భర్త ఆగడాలు శ్రుతిమించడంతో గ్రామ పెద్దలతో పంచాయితీ పెట్టించినా మార్పురాలేదు. ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులు, బంధువులతో శెల్వి చెప్పుకొని బాధపడేది. ఈ క్రమంలో బుధవారం రాత్రి బేటరాయన్ భార్యతో గొడవపడ్డాడు. గురువారం ఉదయం అనారోగ్యంతో శెల్వి చనిపోయిందని తన బంధువులకు కబురు పంపాడు. శెల్వి కుటుంబ సభ్యులు తల్లి అగ్రహారం చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా.. గాయాలు కనిపించాయి. బేటరాయన్‌ను ప్రశ్నించగా పొంతనలేని మాటలు చెప్పాడు. దీంతో అనుమానించి వారు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ లక్ష్మీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. బేటరాయన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా శెల్విని హత్య చేసినట్లు అతడు ఒప్పుకొన్నాడు. నిందితుడిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. శెల్వి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



పుంగనూరురూరల్, మార్చి7: కర్ణాటక మద్యం తరలిస్తున్న కారుతోపాటు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పుంగనూరు మండలం చదళ్ల బస్టాప్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారును నిలిపి తనిఖీ చేయగా అందులో (20కేసులు మద్యం)రూ.1,20,000 విలువ చేసే కర్ణాటక మద్యం గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పుంగనూరు ఈస్టుపేటకు చెందిన రాజేశ్, వెంకటరత్నం, అజయ్, సింగిరిగుంటకు చెందిన నారాయణస్వామి స్నేహితులుగా ఉంటూ కూలీపనులు చేసుకుని జీవించేవారని చెప్పారు. వీరు జల్సాలకు అలవాటుపడి కర్ణాటక మద్యం కారులో తెచ్చి అధిక ధరలకు విక్రయించేవారని, దీనికి రాజేశ్ ముఖ్యుడని తెలిపారు. కారులోని 1632 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు, కారును సీజ్ చేసి, అందులో ఉన్న సింగిరిగుంటకు చెందిన ఎం.నారాయణస్వామి(34), ఈస్టుపేటకు చెందిన వెంకటరత్నం(34), అజయ్(26)లను అదుపులోకి తీసుకోగా రాజేశ్ పరారీ అయినట్లు వివరించారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. దాడుల్లో సీఐ రాఘవరెడ్డి, ఎస్ఐ సుకుమార్, సిబ్బంది ఎల్లప్ప, చిన్నరెడ్డెప్ప, రెడ్డెప్ప, ప్రకాశ్ పాల్గొన్నారని వీరిని ప్రశంసించి వారికి రివార్డులు అందజేశారు.

నాయనూరులో భూదందా!

- ● ప్రభుత్వ భూమి కర్ణాటకవాసికి ధారాదత్తం
- ● వైసీపీ నేత అనుచరుడి హస్తం
- ● తహసీల్దారుకు గ్రామస్తుల ఫిర్యాదు
- ● భూమిపంచి తమకు న్యాయం చేయాలని వినతి



తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నరైతులు

కుప్పం, మార్చి 7: కుప్పం మండలం నాయనూరులో స్థానికులైన రైతు అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూమి.. కర్ణాటకకు చెందిన మహిళ పేరుతో పట్టా అయిపోయింది. మండలంలో చక్రం తిప్పే వైసీపీ నేత అనుచరుడి ప్రోద్బలంతోనే వీఆర్వోల స్థాయిలో ఈ భూమి చేతులు మారిందని ఆరోపిస్తూ, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గురువారం కుప్పం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. బాధితులు తెలిపిన ప్రకారం.. నాయనూరు ఎస్సీ కాలనీ గ్రామ కంఠాన్ని ఆనుకుని సర్వే నెంబరు 236/2లో 2.56 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులోనే 56 సెంట్ల విస్తీర్ణంలో కంగుంది-2 సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు జరుగుతుండగా హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆగిపోయాయి. ఈ ప్రభుత్వ భూమిలో రాజేశ్వరి, మురుగేశ్ అనే రైతులు సుమారు 30 ఏళ్లుగా కొంత భూమిని అనుభవంలో ఉంచుకుని సాగు చేస్తున్నారు. ఇలా జరుగుతుండగా ఓ వైసీపీ నేత అనుచరుడి ప్రోద్బలంతో కర్ణాటకకు చెందిన ఒక మహిళకు అడ్డదారిలో ఆ భూమికి పట్టా ఇచ్చారు. ఆ కర్ణాటక మహిళ తన పట్టా భూమిని సర్వే చేయాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే పట్టా ఒకరిపైన, క్షేత్ర స్థాయిలో అనుభవం మరొకరిపైన ఉండడంతో అధికారులు జాప్యం చేస్తూ వచ్చారు. చివరకు వైసీపీ నేతల ఒత్తిడితో గత ఫిబ్రవరి నెల 29వ తేది వివాదాస్పద భూమి వద్దకు వచ్చి సర్వే చేశారు. ఆ భూమి అనుభవంలో ఉన్న స్థానిక రైతులు మురుగేశ్, రాజేశ్వరి అభ్యంతరం వ్యక్తం చేయగా పోలీసు భద్రతలో పనికానిచ్చారు. దీనిపై గురువారం సంబంధిత రైతులతో సహా గ్రామస్తులు పలువురు తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేశారు. కర్ణాటకవాసికి భూమి మీద పట్టా ఎలా ఇస్తారని నిలదీశారు. వెంటనే పట్టాను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఎస్సీ కాలనీలో సుమారు 100 కుటుంబాలు ఉన్నాయని, వారికి ఆ భూమిని పంచితే సొంత గూడు కట్టుకుంటారని విన్నవించుకున్నారు. ఈ మేరకు తహసీల్దారు హరికుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

హరి హరుల క్షేత్రం మొగిలి



ప్రత్యేక అలంకారంలో మొగిలీశ్వరస్వామి



మహాశివరాత్రికి ముస్తాబైన మొగిలీశ్వరాలయం

బంగారుపాళ్యం, మార్చి 7: కొండల మధ్యన.. ఆహ్లాదకర వాతావరణంలో స్వయంభువుగా ముక్కంటి అక్కడ వెలిశారని స్థలపురాణం చెబుతోంది. హరితో కొలువైనందున మొగిలికి హరిహర క్షేత్రమని పేరొచ్చింది. మొగిలీశ్వరుడిని దర్శించుకునే భక్తులకు శఠగోపంతో పూజారులు ఆశీర్వదించడం ఇక్కడి ప్రత్యేకత. సర్పదోష నివారణకోసం చేసే రాహుకేతు పూజలను ఈ ఆలయంలో చేయించుకుంటే మంచి కలుగుతుందని స్థానికుల నమ్మకం. ఈ ఆలయంలో నిద్రచేస్తే సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఆ చుట్టుప్రక్కల గ్రామాల్లోనే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచీ అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఏటా మహాశివరాత్రి సందర్భంగా మొగిలీశ్వరస్వామి దేవస్థానంలో పన్నెండు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో ఉభయదారుల చేతులమీదుగా ఒక్కో రోజు ఒక్కో ఉత్సవం జరిపి, స్వామివారిని మేళతాళాలతో ఊరేగిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. ఈ క్రమంలో శుక్రవారం నాటి మహాశివరాత్రికి మొగిలి క్షేత్రాన్ని గురువారం సాయంత్రానికే ముస్తాబు చేశారు. స్వామి వారికి విశేష అలంకరణలు చేశారు. విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని అధికారనంది వాహనంపై ఊరేగించారు.

వైసీపీ హయాంలో ముస్లిం మైనారిటీలపై దాడులు

మిస్బా తల్లిదండ్రులకు ఇప్పటికీ జరగని న్యాయం ● 'మండలి' మాజీ ఛైర్మన్ షరీఫ్



టీడీపీలో చేరిన ముస్లిం, మైనారిటీ నేతలతో షరీఫ్, అమర్

వి.కోట, మార్చి 7: వైసీపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ ఆందోళన వ్యక్తంచేశారు. వి.కోటలో గురువారం ముస్లిం, మైనారిటీలతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వరుసగా మైనారిటీలపై జరిగిన దాడులను గుర్తు చేశారు. 'క్రిస్టియన్లపై ఊచకోత జరిగితే నోరు మెదపడు. కానీ, తాను క్రిస్టియన్ అంటాడీ సీఎం. అసలు ఈ సీఎంపై ఏ వర్గానికీ నమ్మకం లేకుండా పోయింది' అని పేర్కొన్నారు. పలమనేరులోని మిస్బా ఘటనను ఆయన గుర్తుచేస్తూ.. ఇప్పటికీ ఆమె తల్లిదండ్రులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచి కేంద్రంలో బీజేపీతో ఉన్న వైసీపీ.. ఇప్పుడు టీడీపీ జతకడుతోందంటూ ఎన్నికలో లబ్ధి కోసం ప్రచారం చేస్తోందని, అది ఎన్నటికీ నెరవేరదన్నారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం కొనసాగాలంటే టీడీపీ అధికారంలోకి రావడమే మార్గమన్నారు. టీడీపీ హయంలో ముస్లిం, మైనారిటీల అభ్యున్నతికి అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేసిన జగన్‌కు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. యాలకల్లు పంచాయతీ ఎం.ఎం.కుంట గ్రామానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు వారి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పసుపు కండువాలు వేసిన అమర్.. తన 40 ఏళ్ల రాజకీయ జీవితం ముస్లిం, మైనారిటీల సహకారంతోనే ముందుకు సాగిందని, రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, ఉపాధ్యక్షుడు షేక్ ఉమర్, మైనారిటీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఇక్బాల్, నియోజక వర్గ నేతలు ఖాజాపీర్, రుహుల్లా, చాంద్‌బాషా, నాసిర్, ఇక్బాల్, అయాజ్‌బాషా, నవాబ్, అక్బర్, మాము, షఫీ తదితరులు ఉన్నారు.

ఎస్ఏల పదోన్నతికి 11న ధ్రువీకరణ పత్రాల పరిశీలన

చిత్తూరు (సెంట్రల్), మార్చి 7: విద్యాశాఖ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పని చేస్తున్న ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కోసం ఈనెల 11న మధ్యాహ్నం 3 గంటలకు డీఈవో కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాలను పరిశీలించనున్నట్లు డీఈవో దేవరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్‌కు అర్హత కలిగిన ఎస్జీటీలు రీహ్యాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జారీ చేసిన స్పెషల్ ఎడ్యుకేషన్ బి.ఈడీ, సేవా పుస్తకం, తగిన సర్టిఫికెట్లతో ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరుకావాలని పేర్కొన్నారు.

వైఎస్సార్ చేయూతకు రూ.195.42 కోట్లు



చెక్కు అందజేస్తున్న జేసీ

చిత్తూరు, మార్చి 7: వైఎసార్ చేయూత పథకం కింద 1,04,226 మందికి ప్రభుత్వం రూ.195.42 కోట్లను విడుదల చేసినట్లు జేసీ శ్రీనివాసులు తెలిపారు. గురువారం అనకాపల్లి నుంచి సీఎం జగన్ బటన్ నొక్కి ప్రారంభించారు. చిత్తూరులో లబ్ధిదారులకు జేసీ, ఇతర ప్రజా ప్రతినిధులు మెగా చెక్కు అందించారు. వీవోలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి సేవలో నటుడు గోపీచంద్



ఐరాల (కాణిపాకం), మార్చి 7: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని గురువారం సాయంత్రం సినీ నటుడు గోపీచంద్ దర్శించుకున్నారు. ఆయన్ను సూపరింటెండెంట్ వాసు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు.

మినీ లారీని ఢీకొన్న లారీ

● ఎనిమిది మందికి స్వల్ప.. ఒకరికి తీవ్రగాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పూతలపట్టు, మార్చి 7: పూతలపట్టు మండలంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది స్వల్పంగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వావిల్‌తోట పంచాయతీ మూర్తిగానివూరుకు చెందిన తొమ్మిది మంది మహిళలు చిత్తూరు- తిరుపతి జాతీయ రహదారిలోని డివైడర్ల మధ్యలో వున్న గడ్డిని తొలగించేందుకు మినీలారీలో రంగంపేట క్రాస్ రోడ్డు సమీపాన వెళుతున్నారు. అదే సమయంలో తిరుపతి వైపు వెళ్తున్న లారీ వెనుకవైపు నుంచి ఢీకొంది. మినీలారీ నుంచి కిందపడిన సుశీల, అమృతవల్లి, లత, అంగమ్మ, కుప్పమ్మ, విజయ, వళ్ళెమ్మ, ఉష, రూపమ్మ గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారిలో సుశీలమ్మకు తీవ్ర గాయాలవ్వడంతో వేలూరు సీఎంసీకి తరలించారు. ఈ మేరకు పూతలపట్టు సీఐ సుదర్శన ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

డీలర్స్ కావలెను
విశ్వాస్ ట్రాక్టర్స్ డీలర్‌షిప్స్ ఆంధ్ర రాష్ట్రమంతటా ఇవ్వబడును. మరియు మా షో రూంలో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. వివరములకు సంప్ర. : 88010 28000, ధనుంజయ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్
AJT - 179690

WANTED
తిరుపతిలో ట్రావెల్స్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
Contact : 95503 35727
AJT - 6156

WANTED
సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరులో పనిచేయుటకు Fresher, B.Tech, Diploma ఎలక్ట్రీషియన్స్ & మెకానికల్ వర్కర్స్ కావలెను. సంప్ర : 99089 18333, 77997 77601.
AJT - 1747

WANTED
తిరుమలకు విద్యుత్ బస్సులను నడుపుటకు డ్రైవర్లు కావలెను. అర్హత : హెవీ లైసెన్స్ (18 నెలలు నిండిన) 8th పాస్. సంప్ర. : 83410 27109, 73965 99954, 73965 99952, 86887 76590.
AJT - 6162

PROPERTY FOR SALE
★ 1/2 Acre converted Ekhata 15 Furnished AC Rooms Suitable for HNI 2nd Home Resort Hotel Agur Retreat Daycare Clinic Nandi Hills Road Bangalore 9Cr no-nego
Ph: 9677002197 AJH-52646

WANTED
తిరుపతిలోని తాహిర్ చికెన్ అండ్ ఎగ్స్ మార్ట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన క్యాషియర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9948849820
AJT - 179584

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 176968

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, లేదా వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

వేడెక్కిన తిరుపతి రాజకీయం

- ● పవన్ తప్ప బయటి వారు గెలవడం కష్టం!
- ● అచ్చెన్నకు తేల్చి చెప్పిన తిరుపతి టీడీపీ నేతలు
- ● ఉమ్మడి అభ్యర్థి ఎంపికపై కొనసాగుతున్న ప్రతిష్టంభన

తిరుపతి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): తిరుపతి అసెంబ్లీ సీటు పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తిరుపతి టీడీపీ నేతలు నరసింహ యాదవ్, సుగుణమ్మలకు స్పష్టం చేశారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి పిలిపించిన అచ్చెన్నాయుడు తిరుపతికి ఉమ్మడి అభ్యర్థిగా ఎవరు ఖరారైనా వారి గెలుపుకోసం సహకరించాలని చంద్రబాబు మాటగా చెప్పారు. అయితే తిరుపతిలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తే పర్వాలేదని, అలాకాక స్థానికేతర అభ్యర్థి అయితే గెలవడం కష్టమని వారు కూడా అచ్చెన్నాయుడికి తేల్చి చెప్పేశారు. పార్టీ ఆవిర్భావం నుంచీ తన కుటుంబం తిరుపతిలో టీడీపీ కోసం కష్టపడి పనిచేస్తోందని, గత నాలుగు ఎన్నికల్లో టికెట్ ఆశించినా అవకాశం దక్కలేదని అచ్చెన్న ఎదుట నరసింహ యాదవ్ వాపోయారు.అనంతరం మనస్తాపంతోనే తిరుపతికి వెనుదిరిగారు.

టికెట్ ఇస్తే జనసేనలో చేరేందుకు సుగుణమ్మ సిద్ధం

టీడీపీ టికెట్‌పై గంపెడు ఆశ పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కూడా తిరుపతి సీటును మిత్రపక్షమైన జనసేనకు కేటాయించడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. అయితే ఉమ్మడి అభ్యర్థిగా టికెట్ దక్కేటట్టు అయితే జనసేనలో చేరేందుకు సిద్ధంగా వున్నట్టు తెలిసింది.జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలవడానికి యత్నిస్తున్నట్టు తెలిసింది.ఆయన ఢిల్లీ నుంచీ మంగళగిరి వచ్చాక కలిసే ఉద్దేశంతో సుగుణమ్మ అక్కడే వున్నారని సమాచారం.ఆశావహులందరిలోనూ తనకే గెలుపు అవకాశాలు అధికంగా వున్నాయని, ఆ మేరకు టికెట్ ఇవ్వాలని జనసేన అధినేతను కోరనున్నట్టు తెలిసింది. గురువారం తిరుపతి టీడీపీ నేత ఊకా విజయ్‌కుమార్ మంగళగిరిలో పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఉమ్మడి అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తిరుపతిలో అభ్యర్థి ఎవరైతే విజయావకాశాలు అధికంగా వుంటాయో తెలుసుకునేందుకు సర్వేలు నిర్వహిస్తున్నా మని, వాటి ఫలితాలు వచ్చాక నిర్ణయం తీసుకుంటామని పవన్ స్పష్టం చేసినట్టు తెలిసింది. చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన తిరుపతి జనసేన నేతలు పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్ కూడా పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌లను కలిశారు.చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి జనసేన టికెట్ రేసులో వున్నట్టు ప్రచారమవుతున్న సంగతి తెలిసిందే. అయితే గురువారం ఆయన మంగళగిరిలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ శ్రీనివాసులు ఎలాంటి షరతులు లేకుండా, టికెట్ కూడా ఆశించకుండా జనసేనలో చేరుతున్నారని ప్రకటించారు. ఈ వ్యాఖ్యతో శ్రీనివాసులుకు తిరుపతి టికెట్ విషయమై పార్టీ వర్గాల్లో అనుమానాలు తలెత్తాయి.

జనసేన టికెట్ తిరుపతి బలిజలకే ఇవ్వాలి!

తిరుపతి జనసేన టికెట్ స్థానికంగా వున్న బలిజలకే కేటాయించాలన్న డిమాండ్ ఊపందుకుంది. గురువారం బలిజసేన ఆధ్వర్యంలో మన తిరుపతి -మన బలిజలు- మన సీటు అనే నినాదంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.రాయలసీమ వ్యాప్తంగా చూస్తే తిరుపతిలో బలిజలు అధిక సంఖ్యలో వున్నారని, జనసేన గెలిచే మొదటి సీటు కూడా తిరుపతే అవుతుందని అభిప్రాయపడ్డారు. అంగబలం, అర్థబలం చూపి టికెట్ తెచ్చుకునే స్థానికేతరులకు తాము సహకరించబోమని తేల్చి చెప్పారు. స్థానిక బలిజలకే టికెట్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.స్థానికులకే అసెంబ్లీ టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ముందుముందు బలపడే పరిస్థితి కనిపిస్తోంది.మొత్తం మీద పవన్ కళ్యాణ్ ఢిల్లీ నుంచీ మంగళగిరి వచ్చాకే తిరుపతి సీటుపై దృష్టి సారించే అవకాశముంది. ఎలా చూసినా మరో వారం రోజుల పాటు తిరుపతి ఉమ్మడి అభ్యర్థి ఎంపికపై సస్పెన్స్ కొనసాగనుంది.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆకలి కేకలు తీర్చరా ?

గుడుపల్లె, మార్చి 7: ద్రావిడ వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆకలి కేకలు అధికారులు తీర్చకుండా నాన్చుడి ధోరణి అవలంబిస్తున్నారని వారు వాపోయారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో గురువారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పరిపాలన భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఐదు నెలలుగా జీతాలు అందక తాము ఎన్నో బాధలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని వాపోయారు. అధికారులు స్పందించి తమకు జీతాలు అందించాలని వారు కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

కల్లూరు, మార్చి 7: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని ఏపీఎం మధు, ఎఫ్‌పీఓ సీసీ సుశీల తెలిపారు. పులిచెర్ల మండలం మతుకువారిపల్లి పంచాయతీగువ్వలవారిపల్లిలో గురువారం కృషి సఖి శిక్షణా తరగతుల్లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై మండల మహిళా సమాఖ్య ఓబీ, వీఓఏలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఘన, ద్రవ జీవామృతం తయారుచేసే విధానాన్ని చేసి చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘన జీవామృతం వలన భూసారం పెరుగుతుందని, నీరు పొదుపు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ పవన, ఎంఎస్ ఓబీలు, వీఓఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి భవనం ప్రారంభం



పలమనేరు, మార్చి7 : పలమనేరులో రూ.16 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని గురువారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో ఇంటి లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను, 4వ విడత చేయూత మెగా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమం లో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొని ప్రసంగించారు. అనంతరం మంత్రి పట్టణ సమీపంలోని ముడివారిపల్లి వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన నగర వనాన్ని ప్రారంభించారు. అక్కడే 378 మంది గజబాధిత రైతులకు రూ. 23.61 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, వైసీపీ నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ భరత్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, సబ్ డీఎఫ్ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ శివన్న తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు అసెంబ్లీకి ఎస్డీపీఐ పార్టీ పోటీ

పుంగనూరు, మార్చి7: రానున్న ఎన్నికల్లో పుంగనూరు అసెంబ్లీకి ఎస్డీపీఐ పార్టీ అభ్యర్థి పోటీ చేయనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు జమీర్‌లాల్ తెలిపారు. గురువారం ఎస్డీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కులాలకు అతీతంగా ప్రజలకు సేవలు చేసిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీ ప్రముఖ నాయకులు చాంద్‌బాషా, అన్వర్‌బాషా, ఫయాజ్‌బాషా, జమీర్‌లాల్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు యూసుఫ్, ముబారక్, సిద్దిక్‌బాషా, అన్వర్‌బాషా, చాంద్‌బాషా, జావీద్, నజీర్, ఖాదర్‌బాషా, మహబూబ్‌బాషా, సద్దాం హుసేన్‌బాబా, అజాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో బానిసలుగా బీసీలు : గౌనివారి

శాంతిపురం, మార్చి 7: రాష్ట్రంలో బీసీలను సీఎం జగన్ బానిసలుగా వాడుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో నెగ్గడానికి, ఓటుబ్యాంకుగా బీసీలను వాడుకున్న జగన్ అధికారంలోకి వచ్చాక బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు తెగబడ్డారన్నారని ఆయన తెలిపారు. రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. అదేవిధంగా ఆదరణ, చంద్రన్నబీమా,పెళ్ళికానుల వంటి 30కి పైగా పథకాలను బీసీలను దూరం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 13బీసీ భవనాలు, 1187కమ్యూనిటీ భవన నిర్మాణాలను పిలిపివేసిన బీసీ ద్రోహి జగన్ అని ఆయన ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో దగాపడ్డ బీసీలకు చంద్రబాబు బీసీ డిక్లరేషన్ ద్వారా భరోసా ఇచ్చారన్నారు.

టీడీపీతోనే అట్టడుగు వర్గాల బతుకులు బాగు

రామకుప్పం, మార్చి 7: టీడీపీ అధికారంలోకి వస్తేనే అట్టడుగు వర్గాల బతుకులు బాగుపడతాయని టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహకకార్యదర్శి పత్రనారయణాచారి, మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, తెలుగుయువత మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం తెలిపారు. గురువారం రామకుప్పం మండలం పెద్దకురబలపల్లె, మిట్టపల్లె, కెంచనబల్ల, ఆవులకుప్పం గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో వివిధ కులాల కార్పొరేషన్లను అలంకారప్రాయంగా మార్చారన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్ల ద్వారా రుణాలు, వృత్తిపనిముట్లు అందిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో నేతలు వెంకటరమణ, విజయ్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మానందం, సత్తి, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్, గోవిందప్ప, రామాంజులు, నవీన్, శ్రీనివాసులు, సుబ్బయ్య, నాగభూషణం, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ మరచిన అటవీశాఖపై ఫిర్యాదు

పలమనేరు, మార్చి7 : పలమనేరు సమీపంలోని ముడివారిపల్లి వద్ద అటవీశాఖ ఏర్పాటు చేసిన నగరవనాన్ని గురువారం మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ప్రొటోకాల్ పాటించలేదని కూర్మాయి సర్పంచ్ చెంగమ్మ, ఎంపీటీసీ ఆర్.నాగరత్నమ్మ, పేర్కొన్నారు. ఆ మేరకు అటవీ శాఖ నిర్వాకంపై కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు తమతోపాటు జడ్పీటీసీ మల్లిక, ఎంపీపీ రోజా పేర్లు కూడా వేయలేదన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని, తమ పేర్లతో కూడిన కొత్త శిలాఫలకం ఏర్పాటు చేయాలన్నారు.

PUBLIC NOTICE

Under Instruction From my Client M/s Shriram Finance Ltd, Kuppam Branch,I issue the following notice to the General public .My clients intends to grant loan to Mrs G Sukanya W/o B Rajasekhar. BY Keeping property Stands in his MR B.Rajasekhar, S/o. Late. B.Basappa Residing at 14-156/3, A.P.Vajravelu Setty Street, Kuppam Town, Post and Mandal, Chittoor District, Andhra Pradesh of land Morefully Describe here Under a security by way of Regd.Mortgage and as such if anybody have any clients charges, Mortgage, sale agreements, court attachements,court disputes etc. over the schedule mentioned property shall be informed to the address mentioned below with in 7 days from the date of notice. Otherwise later objections will not be binding on any claims in this regard.

SCHEDULE-A (Regd. Sale Deed Doc. No.4240/2023) - Chittoor Registration District - Kuppam Sub Registration District - Kuppam Mandal - Kuppam Grama Panchayathi area and now Kuppam Municipality area 128 Kuppam Town - 14th Ward - 14th Block North Palace road Extension Marrimanu Street - Residential area - Nearest Door No.14-490-VLT Assessment No.1180011843 - Sy.No.35/1A and 35/1B Plot No.6 - Vacant site **Site area:** East to West on Northern side: 31.75 ft (9.68 meters) East to West on Southern side: 41.5 ft (12.65 meters) North to South on Eastern side: 32 ft (9.75 meters) North to South on Western side: 30 ft (9.14 meters), Total: 1135.37 Sq. ft or 126.15 sq. yards, **Boundaries :** East Raju Kaluva; West: 20 feet width common Road; North: Plot No.6A of vacant site; South: Plot No.7 of vacant site;

SCHEDULE - B(Regd. Sale Deed Doc. No.7216/2023) - Chittoor Registration District - Kuppam Sub Registration District - Kuppam Mandal - Kuppam Grama Panchayathi area and now Kuppam Municipality area 128 Kuppam Town - 14th Ward - 14th Block - North Palace road Extension - Marrimanu Street Nearest Door No.14-490 VLT Assessment No.1180012176 Sy.No. 35/1A and 35/1B Plot No.47 and Plot - Residential area No.48 Vacant sites. **Site area - Plot No.47: -** East to West on Northern side: 17 ft (5.18 meters); East to West on Southern side: 30 ft (9.14 meters); North to South on Eastern side: 30 ft (9.14 meters); North to South on Western side: 32.5 ft (9.91 meters); Total: 734.37 Sq. ft or 81.60 sq. yards. **Site area Plot No.48:** East to West on Northern side: 30 ft (9.14 meters); East to West on Southern side: 28.5 ft (8.68 meters); North to South : 30 ft (9.14 meters); Total: 877.5 Sq. ft or 97.5 sq. yards, Total Plot No.47 and 48: 1611.90 Sq. ft or 179.10 Sq. yards, **Boundaries for Plot No.47 & 48:** East 15 feet width common Road; West: Land of Aayyakodi Sathram; North: Plot No.46A of vacant site; South: Plot No.49 of vacant site;

SHRI RAM FINANCE
Branch Manager, Kuppam Cell : 8790510411

P.V. MADHUSUDHAN
Advocate & Notary Cell : 9441391603

సింహగర్జన సభను విజయవంతం చేయాలి

పుంగనూరు రూరల్, మార్చి7: ఈనెల 9న గుంటూరు నాగార్జున యూనివర్శిటీ వద్ద జరిగే వికలాంగుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నరసింహులు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వికలాంగుల సమస్యలపై చర్చిస్తారన్నారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మురళి, చిన్న గుర్రప్ప పాల్గొన్నారు.

విద్యతోపాటు శ్రమించడం నేర్చుకోవాలి

పుంగనూరు రూరల్, మార్చి7: విద్యార్థులు విద్యతోపాటు శ్రమించడం నేర్చుకోవాల్సిన అవసరముందని పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఎన్‌సీసీ విద్యార్థులతో కాలేజీ ఆవరణలో పారిశుధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో విద్యార్థులు సహాయపడాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ శ్రీనివాసులు, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు రూ.5లక్షల విరాళం

రామకుప్పం : పట్టణంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్సీ భరత్ రూ.5లక్షల విరాళం అందించారు. గురువారం కుప్పంలో కలిసిన దళిత నేతలకు ఆయన విరాళం మొత్తాన్ని అందజేశారు నేతలు మురుగేష్, హేమాచలపతి, సతీష్, జయప్ప, గోవిందు, నాగరాజు పాల్గొన్నారు.

పురుషులకు దీటుగా మహిళల రాణింపు

ద్రావిడ వర్సిటీ వీసీ మధుజ్యోతి

గుడుపల్లె, మార్చి 7: మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ఉంటూ ముందడుగు వేస్తున్నారని ద్రావిడ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మధుజ్యోతి పేర్కొన్నారు. ద్రావిడ వర్సిటీ ఆడిటోరియంలో గురువారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మహిళలు శక్తివంతులు, జ్ఞానవంతులని కొనియాడారు. స్త్రీల సామాజిక స్థితిగతులలో కొన్ని పరిమితులున్నాయని, రాజకీయరంగంలో ప్రాతినిధ్యం చాలా తక్కువని చెప్పారు. డాక్టర్ చిత్ర మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని తెలియజేశారు. రెక్టార్ ఆచార్య అనురాధ మట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. డివిజినల్ ఫారెస్టు అధికారిణి తూమాటి నాగమణేశ్వరి మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళల విజయాలను తెలిపారు. పాలక మండలి సభ్యురాలు డాక్టర్ నిర్మల మాట్లాడుతూ నేటి మహిళలు ధైర్యంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, అనేక విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. అనంతరం అతిథులను వీసీ, రెక్టార్ సన్మానించారు. కార్యక్రమంలో డీన్ లోకనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో అతిథులను సన్మానిస్తున్న వీసీ, రెక్టార్

ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి



ప్రసంగిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు

పలమనేరు, మార్చి7 : ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే సమాజాన్నే మార్చవచ్చని పలమనేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేసులు అన్నారు. గురువారం డిగ్రీకళాశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశేఖరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మను పూజించాలని, భార్యను ప్రేమించాలని, సోదరిని దీవించాలని కోరారు. మహిళా సాధికార విభాగం సమన్వయకర్త శశికళ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగాలని, ఇందుకోసం పట్టుదల, కృషి తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రుక్మిణి, హేమలత కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మునీశ్వరి, మాధవి, సుధా, రషీదా, వర్షిత, ఇంద్రజ, మునిరత్నమ్మ, ప్రియంవద, వ్యాయామ అధ్యాపకులు విక్రమ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

పలమనేరు కోర్టులో...

మహిళలకు అన్నిరంగాల్లో సమాన ప్రాధాన్యత కల్పించాలని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి పగడాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా కోర్టులో జరిగిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ స్త్రీ ఒక శక్తి స్వరూపిణి అని, సమాజంలో స్త్రీ ఒక భార్యగా, తల్లిగా, సోదరిగా సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మహిళలకు రాజ్యాంగంలోని 15వ ఆర్టికల్ రక్షణ కల్పిస్తోందన్నారు.

పురుషులకు దీటుగా అన్నిరంగాల్లో మహిళలు

గంగవరం, మార్చి 7 : నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని ఎస్ఐ సహదేవి పేర్కొన్నారు. స్థానిక లయన్స్‌క్లబ్ ఆవరణలో ఎస్టీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు ఏదైనా చిన్నసమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులకు ఫోన్ చేసిన వెంటనే న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తూ సేవలందిస్తున్న మహిళలకు పూలమాలలు వేసి దుశ్శాలువాలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు బాలసుందరం, వేణుగోపాల్‌రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటామోహన్, సంచారజాతుల రాష్ట్ర అధ్యక్షుడు పూసల రవి, మదన్‌మోహన్ రెడ్డి, మోహన్‌యాదవ్, యువరాజు, యాసిన్, నాగరాజు, ఉపాధ్యాయ సంఘ నాయకులు , లయన్స క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



సన్మానం అందుకున్న మహిళలు

శివరాత్రి వేడుకలకు ఆలయాల ముస్తాబు





విద్యుత్ అలంకరణలతో ముస్తాబైన మధురమలై కొండలో మల్లేశ్వరస్వామి ఆలయం, పుంగనూరులోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం

పుంగనూరు, మార్చి7: మహాశివరాత్రి సందర్భంగా పుంగనూరులోని శివాలయాలను నిర్వాహకులు, ఆలయ అధికారులు విద్యుత్ దీపాలంకరణలతో సర్వంసిద్ధం చేశారు. పట్టణంలోని కాశీవిశ్వేశ్వరస్వామి, భోగనంజుండేశ్వస్వామి, అమెర వీరభద్రస్వామి, సోమేశ్వరస్వామి ఆలయాలను విద్యుత్‌దీపాలతో సుందరంగా అలంకరించారు. గ్రూపుటెంపుల్స్ ఈవో కమలాకర్ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అగస్త్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పుంగనూరు రూరల్ : పుంగనూరు మండలం నెక్కుంది సమీపంలో వెలసిన అగస్త్యేశ్వరస్వామి గురువారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా అగస్త్యేశ్వరస్వామిని అర్చకులు మంజునాథస్వామి ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అగస్త్యేశ్వరస్వామి, పార్వతీదేవిల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కల్లూరు : పులిచెర్ల మండలంలోని శైవక్షేత్రాలు శుక్రవారం మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమయ్యాయి. మండలంలోని కావేటిగారిపల్లి, కమ్మపల్లి మల్లేశ్వరస్వామి ఆలయం, దేవళంపేట కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, ముప్పిరెడ్డిగారిపల్లి మల్లికార్జునస్వామి ఆలయం, కల్లూరు చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో వేకువజాము నుంచే ప్రత్యేపూజలు జరగనున్నాయి. ఆలయ ప్రాంగణాల్లో అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సోమల : సోమల మండలంలోని పలు శైవ క్షేత్రాలను శివరాత్రి ఉత్సవాలకు సిద్ధం చేశారు. ఇరికిపెంట పంచాయతీ మధురమలై కొండలోని మల్లేశ్వరస్వామి ఆలయం, దుర్గంకొండ గార్గేయ మునీశ్వరస్వామి ఆలయం, మల్లేశ్వరపురంలోని మల్లేశ్వరాలయం, చెరుకువారిపల్లె అర్ధనారీశ్వరస్వామి, రెడ్డివారిపల్లె, రాశెట్టివారిపల్లె, సోమల స్వయంభేశ్వరస్వామి ఆలయాలు విద్యుత్ అలంకరణలు, పచ్చని తోరణాలతో సుందరంగా ముస్తాబు చేశారు. రాత్రి జాగరణకు శివకోటి జపయజ్ఞ, వీధి నాటక ప్రదర్శనలు చురుగ్గా ఏర్పాట్లు చేశారు.

రైతుల భూముల్లో జగనన్న లేఅవుట్‌కు యత్నం

వీర్నమలపెద్దతాండాలో అడ్డుకున్నరైతులు

రామకుప్పం, మార్చి 7: వీర్నమలపెద్దతాండా పంచాయతీలో స్థానిక సర్పంచు దశాబ్దాలుగా రైతుల అనుభవంలో ఉన్న భూములను జగనన్న లేఅవుట్ కోసం చదును చేసేందుకు యత్నించడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు...వీర్నమలపెద్దతాండా పరిధి బండకొత్తూరుతాండా సమీపంలోని గిరిజన కమ్యూనిటీ హాల్ సమీపం 82బ్లాక్ సర్వే నెంబరులోని 52 ఎకరాల భూములను 60ఏళ్ళుగా సుమారు 30మంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆ భూములపై అధికారపార్టీ నేతల కన్ను పడింది. జగనన్న లేఅవుట్ పేరిట ఆ భూముల కబ్జాకు పన్నాగం పన్నారు. గురువారం జేసీబీ పొక్లెయిన్‌తో రైతుల భూములను చదును చేసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న రైతులు అక్కడకు చేరుకుని పొక్లెయిన్‌ను అడ్డుకున్నారు. భూముల చదునుకు సహకరిస్తున్న వీఆర్వోను వారు నిలదీశారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయినా పట్టించుకోకుండా భూముల చదును కార్యక్రమాన్ని కొనసాగించారు. దీనిపై తాము సర్పంచును ప్రశ్నిస్తే పార్టీ పేర్లను ఆపాదిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారు తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై తహసీల్దారు శ్రీధర్‌ను వివరణ కోరగా రైతుల అనుభవంలో ఉన్న భూములు అటవీశాఖకు చెందినవని తెలిపారు. ఏదేమైనప్పటికీ భూముల చదను కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని వీఆర్వోను ఆదేశించామన్నారు. సోమవారం అక్కడకు వెళ్ళి ఆ భూములను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.



వీఆర్వోను నిలదీస్తున్నరైతు కుటుంబాల యువకులు

రాతికూసాల ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

పుంగనూరు రూరల్, మార్చి7: పొలానికి ఏర్పాటు చేసుకున్న రాతి కూసాలను ధ్వంసం చేశారంటూ ఓ రైతు రాజశేఖర్‌నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం మేరకు .. చంద్రమాకులపల్లె సర్వే నంబర్ 290/3లో సరిహద్దులు ఏర్పాటు చేసి పొలాలకు రాతికూసాలు నాటుకున్నట్లు తెలిపారు. అదేగ్రామానికి చెందిన శ్రీనివాసులు, భాస్కర్, సుబ్రహ్మణ్యం, దేవేంద్ర, మోహన్‌లు రాతి కూసాలను ధ్వంసం చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు ప్రోత్సాహక బహుమతులు

పుంగనూరు రూరల్, మార్చి7: ఆర్టీసీలో ప్రయాణించే వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకరయ్య తెలిపారు. గురువారం ఆర్టీసీ డిపో ఆవరణలో ప్రయాణికులు రమణ, అబ్దుల్‌ఖాన్, రెడ్డెప్ప, విశ్వనాథ్‌రెడ్డి, శంకరప్ప, శివకుమార్, విశ్వనాథాచారి, సానియాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధి కోసం ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

పంద్యాలమడుగులో రైతు చైతన్యయాత్ర

రామకుప్పం, మార్చి 7 : పంద్యాలమడుగులో గురువారం చంద్రన్న రైతు చైతన్యయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగురైతు కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, రామకుప్పం మండల అధ్యక్షుడు కొళ్ళపల్లెబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ప్రకృతి వైపరీత్యాలు, వన్యప్రాణుల దాడులతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందక రైతులు అవస్థలకు గురవుతున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏటా రూ20వేలు ఆర్థికసాయం అందిస్తారన్నారు. బతుకులు బాగుపడాలంటే రైతుకుటుంబాలన్నీ టీడీపీకి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గోపాల్, గంట్లప్పగౌడు, కృష్ణానాయక్, పరశురాం, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణప్ప, శ్రీనివాసులుగౌడు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్

- ఇద్దరికి తీవ్రగాయాలు



గాయపడ్డ శ్రీనివాసులు

చౌడేపల్లె, మార్చి7: ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన చౌడేపల్లె మండలంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం మేరకు .. గడ్డంవారిపల్లె పంచాయతీ పెద్దకంపల్లెకు చెందిన ఆసాది శ్రీనివాసులు, అతడి తండ్రి వెంకటరమణ ఇద్దరూ ద్విచక్రవాహనంలో ఫ్యాన్ మరమ్మతు కోసం పలమనేరు రోడ్డులో ఉన్న ఓ మెకానిక్ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో గౌదమాకులపల్లె ధనుంజయకు చెందిన ట్రాక్టర్ రాయలపేట వైపు వెళుతూ శీనివాసులు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న శ్రీనివాసులు కాలు విరిగింది. ఆయన తండ్రి వెంకటరమణకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని ప్రభుత్వాసుపత్రి తరలించి చికిత్సలు కల్పించారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం తిరుపతి రుయాకు తరలించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పలమనేరు, మార్చి7 : టెర్రకోట కళాకారులకు ఇస్తున్న 5నెలల శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్. బి. విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి బి. చంద్రమౌళి సూచించారు గురువారం పలమనేరు సమీపంలోని టెర్రకోట కళాకారుల కేంద్రాన్ని వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ టెర్రకోట కళాకారులకు ఆధునిక మట్టితో తయారు చేసే కళాకృతులపై సుమారు 30మంది కళాకారులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి లేపాక్షి సిబ్బంది శ్రీధర్, వైవీరాం ఆంజనేయులు, సీఎఫ్‌సీ ప్రెసిడెంట్ రామకృష్ణ, మాస్టర్ క్రాఫ్ట్స్‌మ్యాన్ ఈశ్వరయ్య, డిజైనర్‌జోషి తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు తెలుగు మహిళ అధ్యక్షురాలుగా బాలినేని కవిత



పుంగనూరు, మార్చి7: పుంగనూరు నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలుగా బాలినేని కవితను నియమిస్తూ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు మండలం వనమలదిన్నెకు చెందిన బాలినేని కవితను తెలుగుమహిళ నియోజకవర్గ అధ్యక్షురాలిగా రాష్ట్రపార్టీ నియమించినట్లు తెలిపారు. టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం, పార్టీ అభివృద్ధికి కృషి చేయడాన్ని గుర్తించడంతో ఆమెకు పదవి వచ్చినట్లు చెప్పారు. నూతన అధ్యక్షురాలి కవిత మాట్లాడుతూ పుంగనూరులో టీడీపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని వివరించారు.

వేలంపాటలో పెరిగిన వారపుసంత ఆదాయం

రొంపిచెర్ల, మార్చి 7: రొంపిచెర్ల పంచాయతీలో గురువారం నిర్వహించిన వారపుసంత వేలంపాటల ద్వారా రూ45,500 ఆదాయం పెరిగినట్లు చిత్తూరు పంచాయతీ అధికారిణి టి.లక్ష్మి చెప్పారు. వారపు సంత రూ.6,32,000, దినసరి మార్కెట్ రూ.1,50,000, ప్రైవేట్ బస్టాండ్ ద్వారా రూ.9,31,000 లకు వేలంపాటలు జరిగాయి. గతంలో వీటి ద్వార రూ 865500లు రాగా ఈ ఏడాది రూ 931000లు చేకూరినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్, కార్యదర్శి నాగరాజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించి వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

15మంది జూదరుల అరెస్టు

రొంపిచెర్ల, మార్చి 7: మండలంలోని బండకిందపల్లె, చిచ్చిలివారిపల్లె పంచాయతీల పరిధిలో 15 మంది పేకాటరాయుళ్లను గురువారం అరెస్టుచేసి రూ.29570 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. బండకిందపల్లె పంచాయతీ హనుమంతరాయనిపేట వద్ద 9 మంది వద్ద రూ14970లు, చిచ్చిలివారపల్లె కోటకాడహరిజనవాడ వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురి వద్ద రూ14600 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

రొంపిచెర్లకు చేరిన టెన్త్ ప్రశ్నపత్రాలు

రొంపిచెర్ల, మార్చి 7: ఈనెల 18 నుంచి 28వ తేది వరకు నిర్వహించే పదోతరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం భద్రపరిచినట్లు పరీక్షల చీఫ్ వెంకట్రమణారెడ్డి, మంజువాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికోన్నత పాఠశాలలో 137 మంది, బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 167మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.

కార్యకర్త కుటుంబానికి టీడీపీ సాయం

రామకుప్పం, మార్చి 7: రామకుప్పం మండలం బైపరెడ్లపల్లె మండలం జోగిండ్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రామక్క గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీ నేతలు వెంకటరమణ, విజయ్‌కుమార్ రెడ్డి, వెంకటాచలం, వెంకటేశ్, మురళీ తదితరులు రామక్క మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబసభ్యులకు వారు పార్టీ తరపున రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.

విలేకరులపై కేసులను పరిశీలించండి

పలమనేరు, మార్చి7 : వికోటలో ఆంజనేయస్వామి పుష్పపల్లకి సందర్భంగా పోలీసులు నమోదు చేసిన కేసులను పరిశీలించి, వారికి న్యాయం చేయండని మంత్రి పెద్దిరెడ్డి పలమనేరు డీఎస్పీ మహేశ్వరరెడ్డికి సూచించారు. గురువారం పలమనేరులో 100 పడకల ఆసుపత్రి ప్రారంభించిన అనంతరం వి.కోట విలేకరులు తమపై పోలీసులు అక్రమంగా నమోదు చేశారని దీనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వినతి చేయగా ఆ మేరకు మంత్రి డీఎస్పీకి సూచించారు.

విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు

పుంగనూరురూరల్, మార్చి7: విద్యుత్ షాక్‌తో పుంగనూరు ఏటిగడ్డపాళ్యంకు చెందిన ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గ్రామానికి చెందిన చిన్నరెడ్డెప్ప స్నానానికి నీటిని కాచుకోవడానికి కరెంట్ హీటర్ పెట్టాడు. ఆ నీటిలో కుమారుడు లోహిత్(5) చేయి పెట్టడంతో విద్యుత్‌షాక్ తగిలింది. గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు సూచనల మేరకు తిరుపతికి తరలించారు.

నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం

గుడుపల్లె, మార్చి 7: మల్లప్ప కొండలో వెలిసిన మల్లేశ్వరుడి దేవాలయంలో గురువారం మల్లేశ్వరుడు, పార్వతీల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం మల్లేశ్వరుడుకి వేదపండితులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. మల్లేశ్వరుడు, పార్వతీల ఉత్సవమూర్తులను వివిధరకాల పుష్పాలు, పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి ఆలయం ఎదుట ఉంచారు. మహిళలు ఫల, పుష్ప తాంబూలాలతో ఆలయ ప్రాంగణానికి చేరుకోగా వేదపండితులు కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని అర్చనలు చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆలోచించి ఓటేయండి : పీఎస్

కుప్పం, మార్చి 7: భవిష్యత్తుకు ఎవరు గ్యారంటీ ఇస్తారో వారికే ఆలోచించి మరీ ఓటేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీఎస్.మునిరత్నం అన్నారు. కుప్పం 17వ వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లు నటిస్తున్న వారిని నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఇప్పటికే చాలామందికి ఆ పథకాలను కూడా జగన్ రద్దు చేశారని విమర్శించారు. బాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఆర్‌ఆర్.రవి, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

బైరెడ్డిపల్లి, మార్చి7: బైరెడ్డిపల్లి మండల అభివృద్ధికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసి పనిచేయాలని ఎంపీపీ రెడ్డెప్ప విజ్ఞప్తిచేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అధికారులు సకాలంలో స్పందించి పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ రాజేష్, ఈవోఆర్డీ రాజేంద్రబాలాజి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శాంతిపురంలో నేటి నుంచి టీడీపీ ప్రచారం

శాంతిపురం, మార్చి 7: శాంతిపురం మండలంలో శుక్రవారం నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం ప్రారంభమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథనాయుడు, నాగరాజు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబును కుప్పం ప్రజలు లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

చిత్తూరు

జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాల పంపిణీ



తాపీ పనిచేస్తున్న మురళీ మోహన్

యాదమరి, మార్చి 7: బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని మాధవరం పంచాయతీలోని బండివాళ్లవూరు, కోడిగుట్ట గ్రామాల్లో నిర్వహించారు. పూతలపట్టు టీడీపీ ఇన్‌చార్జి మురళీమోహన్, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీల కరపత్రాలు పంపిణీ చేసి, ఐదేళ్లలో వైసీపీ చేసిన అరాచకపాలన గురించి తెలియజేశారు. మండల టీడీపీ అధ్యక్షులు మురార్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి హేమగిరి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌రబి, నాయకులు గుణశేఖర్, సుభాష్ నాయుడు, నిత్యానందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని 14 కండ్రిగలో అకస్మికంగా మృతి చెందిన మస్తాన్‌భాయ్ భౌతిక కాయానికి మురళీమోహన్, ఇతర నేతలు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయేంద్రయాదవ్, తెలుగు యువత అధికార ప్రతినిధి అమరనాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం



బహుమతులు పొందిన విద్యార్థినులతో తేజోమూర్తి, శైలజామూర్తి

చిత్తూరు (సెంట్రల్), మార్చి 7: స్థానిక సుందరరాజపురంలోని విజయం సీబీఎస్‌ఈ పాఠశాలలో గురువారం ఘనంగా క్రీడాదినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ఐరాల జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి. కోమల, చిత్తూరు పీసీఆర్ ఉన్నత పాఠశాల పీఈడీ ఎస్.బాబు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వ్యాయామం, శారీరక, మానసిక దృఢత్వంపై కూడా శ్రద్ధ వహించి ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. పాఠశాల అధ్యక్షుడు తేజోమూర్తి మాట్లాడుతూ పెద్దలు, ఉపాధ్యాయుల సలహాలు పాటిస్తూ ఆశయసాధనకు విద్యార్థులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. పోటీల్లో విజేతలను పాఠశాల డైరెక్టర్ శైలజామూర్తి, తేజోమూర్తిలు ప్రశంసాపత్రాలు, పతకాలతో సత్కరించారు. పాఠశాల హెచ్‌ఎం ఎంబీ కౌసల్య, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ప్రజా సమస్యల పరిష్కారం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

శ్రీరంగరాజపురం, మార్చి 7: చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ంలో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని మం డల టీడీపీ అధ్యక్షుడు గం.దమనేని జయశంకర్ నా యుడు పేర్కొన్నారు. మండలంలోని పద్మాపురం పంచాయతీలోని గ్రామాల్లో గురువారం టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి, సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రుద్రప్ప నాయుడు, మాధవ నాయుడు, శేషాద్రి నాయుడు, బ్రహ్మ నాయుడు, ఎన్. కుమార్, ఎ. లోకనాథం, సిద్దయ్యశెట్టి, నిరంజన్‌రెడ్డి, భాస్కర్ నాయుడు, బాబు నాయుడు, దొడ్డ హేమాద్రి యాదవ్, పుల్లూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

నగరి, మార్చి7: రాష్ట్రంలో క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు లోకేంద్రబాబు తెలిపారు. నగరి పట్టణ పరిధిలోని చెన్నారెడ్డి కాలనీలో బుధవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. 2024 ఎన్నికలలో క్రిస్టియన్ మైనారిటీ నాయకులు టీడీపీ విజయానికి కృషిచేయాలని లోకేంద్రబాబు పిలుపునిచ్చారు. దేశమ్మగుడి మాజీచైర్మన్ కృష్ణారెడ్డి, జ్యోతి నాయుడు, కౌన్సిలర్ గుణశేఖర్, బాబు, హేమంత్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం: జేసీ

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 7: ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునేందుకు ఓటు వేసే విధానంపై అవగాహన పెంచుకోవాలని జేసీ శ్రీనివాసులు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలులో ఈవీఎంలపై మహిళలకు జేసీ అవగాహన కల్పించారు. జేసీ మాట్లాడుతూ ఈవీఎంల ద్వారా ఓటు వేయడం చాలా సులువని, ఓట్ల లెక్కింపు సైతం త్వరితగతిన జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ రమ్య, నగర మేయర్ అముద, డీఆర్డీఏ పీడీ తులసీ, మెప్మా పీడీ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీలో నిర్లక్ష్యం వద్దు

ఎన్నికల ప్రక్రియకు ప్రధానమైనది ఓటరు జాబితా అని, దానిని ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా తయారుచేయాలని జేసీ శ్రీనివాసులు అన్నారు. గురువారం కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ పలు మండలాల్లో ఫారం 6, ఫారం 8లకు సంబంధించి పలు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పరిష్కరించాలన్నారు. ఫారం 7కు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఆర్వోలు అక్కడికక్కడ నిర్ణయాలు తీసుకుని పరిష్కరించాలన్నారు. డీఆర్వో పుల్లయ్య, ఈవీఎంల నోడల్ అధికారిణి భవాని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, ఆర్వోలు, ఈఆర్వోలు, మున్సిపల్ కమిషనర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

11న ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటీస్ మేళా

చిత్తూరు, మార్చి 7: ఈ నెల 11న చిత్తూరులోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో హాజరవ్వాలనారు. జిల్లాలోని వివిధ కంపెనీల్లో ఖాళీలను భర్తీ చేయడానికి కంపెనీలు మేళాలో పాల్గొంటాయని చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఐటీఎం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో ఈ నెల 11న ఉదయం 9 గంటలకు నేరుగా ఐటీఐ వద్దకు వచ్చి మేళాలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు 9030657957 నెంబరును సంప్రదించాలని కోరారు.



మాజీ మంత్రిని కలసిన ఏఎస్ మనోహర్



చిత్తూరు సిటీ, మార్చి 7: మాజీ మంత్రి, నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణను గురువారం నెల్లూరులో చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ మర్యాద పూర్వకంగా కలిశారు. చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం బలిజ సామాజిక వర్గంపై నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, భవిష్యత్ పరిణామాలపైన చర్చించినట్లు మనోహర్ తెలిపారు.

ఎంపీగా ఒక్క అవకాశం ఇవ్వండి

చిత్తూరు సిటీ, మార్చి 7: ఎంపీగా ఒక్క అవకాశం ఇవ్వాలని టీడీపీ చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీటర్ కోరారు. గురువారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తాను 35 సంవత్సరాలుగా పార్టీకోసం అంకిత భావంతో పనిచేస్తున్నానని తెలిపారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించానని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు అవకాశం ఇస్తే తప్పక భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

నగరిలో డయాలసిస్ వార్డు ప్రారంభం

నగరి, మార్చి 7: నగరి పట్టణ పరిధిలోని ఏరియా వైద్యశాలలో రూ.50 లక్షల విలువ చేసే డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి రోజా గురువారం ప్రారంభించారు. డయాలసిస్ యంత్రాలను పరిశీలించి, స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, ఎంపీపీలు భార్గవి, దీప, సూపరింటెండెంట్ ప్రభావతి, కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, దిలీప్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తవణంపల్లె తహసీల్దార్‌గా హసీనా బేగం

తవణంపల్లె, మార్చి 7: తవణంపల్లె తహసీల్దార్‌గా హసీనా బేగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె నంద్యాల కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తుండగా, బదిలీల్లో భాగంగా తవణంపల్లె తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రైతులకు పంటలపై శిక్షణ

వెదురుకుప్పం, మార్చి 7: ఎస్సీ సబ్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాంబేడు, పెరుమాళ్లపల్లెకు చెందిన 20 మంది రైతులకు గురువారం తిరుపతి వ్యవసాయ కళాశాలలో పంటలపై శిక్షణ ఇచ్చినట్లు వెదురుకుప్పం వ్యవసాయాధికారిణి అనిత తెలిపారు. వీరికి శాస్త్రవేత్తలు కృష్ణారెడ్డి, జాన్సన్‌జాన్, వసుంధర, రూపేశ్‌రెడ్డి పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ శిక్షణలో రైతులకు పంటల సస్యరక్షణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు.

మినరల్ వాటర్‌ప్లాంట్ల ప్రారంభం

చిత్తూరు/పూతలపట్టు, మార్చి 7: నగరంలోని పెద్దహరిజనవాడ, మురకంబట్టు, పూతలపట్టు మండల పరిధిలోని ముత్తిరేవులు, మద్దిలయ్యగారిపల్లెలో అభయసాయి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్లను గురువారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జడ్పీ వైస్‌చైర్మన్ ధనుంజయ రెడ్డి, నగర మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, ప్లాంటు విరాళ దాతలు ఎల్‌బీఐ రామూర్తిరెడ్డి, లోకేష్ రెడ్డి, పూతలపట్టు ఎంపీపీ కుమారి, జడ్పీటీసీ దేవిక తదితరులు పాల్గొన్నారు.

నంది వాహనంపై మొగిలీశ్వరుడి విహారం



బంగారుపాళ్యం, మార్చి 7: స్వయంభు కామాక్షిసమేత మొగిలీశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు అధికారనంది వాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా మూలవర్లకు ఆలయ ప్రధాన అర్చకులు గంగాధర గురుక్కళ్, దండపాణి గురుక్కళ్, విశ్వనాథ గురుక్కళ్, అబ్రేశ్వర గురుక్కళ్ పూజాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. సాయంత్రం అలంకార మండపంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి అధికార నంది వాహనంపై ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. గాండ్లపల్లికి చెందిన సాంబశివ కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి సింహ వాహనంపై ఊరేగించగా, ఉషోదయ స్కూల్ యాజమాన్యం ఉభయదార్లుగా వ్యవహరించారు.

నంది వాహనంపై ఊరేగిన కాలభైరేశ్వరుడు

తవణంపల్లె, మార్చి 7: తవణంపల్లె కాలభైరేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి నంది వాహన సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు నిర్వహించి మహా హారతి సమర్పించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని పత్యేకంగా అలంకరించిన నంది వాహంపై మంగళ వాయిద్యాల నడుమ తవణంపల్లె పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో నంది వాహనం ఉభయదారులు వినాయకం, దొరబాబు, గ్రామస్తులు, పరిసర గ్రామ భక్తులు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం

చిత్తూరు, మార్చి 7: వన్నియకుల క్షత్రియ సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండెకరాల స్థలాన్ని కేటాయించిందని చిత్తూరు వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో వన్నియకుల క్షత్రియుల కమ్యూనిటీ హాలుకు కేటాయించిన జీవో కాపీని ఆ సంఘ నేతలకు అందించారు. అత్యాధునిక వసతులతో భవన నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నేత కాశీనాయకర్, కన్నన్, పిచ్చాండి, గణేష్ మేస్త్రీ, శశికుమార్, తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం సీఐగా లక్ష్మయ్య

బంగారుపాళ్యం, మార్చి 7: బంగారుపాళ్యం సీఐగా యు. లక్ష్మయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా నుంచి బదిలీపై బంగారుపాళ్యంకు వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న నాగరాజరావు చిత్తూరు వీఆర్‌ఎస్‌కు బదిలీ అయ్యారు.

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చిత్తూరు కల్చరల్, మార్చి 7: స్థానిక రెవెన్యూ గెస్ట్‌హౌస్‌లో నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం (నరసం) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధ్యక్షురాలు కరణం విమల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ కె. రామలక్ష్మి, బహుభాష అనువాద రచయిత్రి ఎం.ఆర్. అరుణకుమారి, అపోలో హెల్త్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ హిమబిందు, విజయం విద్యాసంస్థల అధినేత శైలజకుమారి, సంగీత ఉపాధ్యాయని శ్యామలు పాల్గొంటారని పేర్కొన్నారు.

రెండు సార్లు ఫ్యానుకు ఓటేసినా ఏమీ చేయలేదు

- మీరైనా న్యాయం చేస్తారా? ● థామస్‌ను అడిగిన ఎర్రమట్టిపల్లివాసులు



ఎర్రమట్టిపల్లిలో థామస్‌కు హారతి పడుతున్న మహిళలు

పెనుమూరు, మార్చి 7: 'మా గ్రామస్తులందరం రెండు పర్యాయాలు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేశాం, మాకు రోడ్లు లేవు.. ఇండ్లు లేవు.. వీధిలైట్లు లేవు.. అసలు ఏమీ చేయలేదు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి.. ఈసారి సైకిల్‌కి ఓటు వేస్తాం, మీరైనా మాకు న్యాయం చేస్తారా' అని ఎర్రమట్టిపల్లి దళితవాడకు చెందిన మహిళలు జీడీనెల్లూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్‌ను అడిగారు. ఇందుకు స్పందించిన ఆయన పేదల కష్టాలు తెలుసని, మీరు నన్ను గెలిపిస్తే మీ గ్రా మాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని వా రికి హామీ ఇ చ్చారు. గురువారం ఎర్రమట్టిపల్లి దళితవాడలో ఆయన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన వివరించారు. మండల టీడీపీ అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, నేతలు ఈశ్వర్‌ప్రసాద్, తలారిరెడ్డెప్ప, భాస్కర్, సురేష్, కిషోర్, చంద్రబాబు, వేణు నాయుడు, అశోక్, సురేంద్ర, గోపాల్, శ్రీకృష్ణ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సర్పంచ్ అభ్యర్థిగా నిలబడినందుకు పథకాలు ఇవ్వలేదు

తన అన్న రమణయ్య జనసేన తరపున సర్పంచ్‌గా పోటీ చేసినందున తమ కుటుంబానికి పథకాలు ఇవ్వకుండా నిలిపేశారని రమణయ్య కుటుంబ సభ్యులు థామస్‌తో చెప్పి భావోద్వేగానికి లోనయ్యారు. వైసీపీ నాయకులు సర్పంచ్‌గా ఎలా పోటీ చేస్తారని బెదిరించారన్నారు.

ఇళ్లు అడిగితే ఇవ్వలేదు: చినపాప

సార్ నా ఇళ్లు చూడండి ఎలా ఉందో.. నాకు ఇల్లు ఇప్పించాలని నారాయణస్వామిని అడిగాను. చూద్దాం అన్నారు. ఎవరూ పట్టించుకోలేదు.. ఈ ఇంట్లో ఎలా ఉండేది. ఆయనకే ఓటు వేశా, మా జాతోడే.. ఏమి చేసేది. మీకు ఓటేస్తా.. నాకు ఇళ్లు ఇవ్వండయ్యా.


గురజాల సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



టీడీపీలో చేరిన వారితో గురజాల జగన్మోహన్ తదితరులు

చిత్తూరు సిటీ, మార్చి 7: చిత్తూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో 14వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ, 8వ డివిజన్‌కి చెందిన సుమారు 50 కుటుంబాలు గురజాల జగన్మోహన్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. అలాగే 27వ డివిజన్‌లోని శరవణ పురం, చామంతిపురానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెస్సార్ సర్కిల్ నుంచి గంగినేని చెరువు సమీపంలోని మారెమ్మ ఆలయం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో, 21వ డివిజన్ ఇరువారంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో గురజాల జగన్మోహన్ పాల్గొని స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, నేతలు వసంత్ కుమార్, వెంకటేష్ యాదవ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

సారంగపాణి ప్రాజెక్టు ఏర్పాటు పట్ల హర్షం



సారంగపాణి విగ్రహం

కార్వేటినగరం, మార్చి 7: కార్వేటినగరం సంస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకరైన సారంగపాణి పాడిన, రచించిన కీర్తనలపై మరింత పరిశోధనలు జరపటానికి చాలా సంవత్సరాల తర్వాత ఒక ప్రాజెక్టు రూపకల్పనకు టీటీడీ శ్రీకారం చుట్టడం పట్ల స్థానిక ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. శ్రీకృష్ణ దేవరాయలు మాదిరిగా కార్వేటినగరం సంస్థానాధీశులు కూడా అష్టదిగ్గజ కవులను పెంచి పోషించారు. అలాంటి కవులలో ఒకరైన సారంగపాణి కార్వేటినగరంలో టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంపై తెలుగు, సంస్కృత భాషలో ఐదు వేలకు పైగా కీర్తనలు రచించారు. వేణుగోపాలస్వామిపై ఆయన పాడిన, రచించిన కీర్తనలు కార్వేటినగరం సంస్థాన పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఏదో ఒక రూపంలో ప్రజల నోట వినిపిస్తుంటాయి. ఆయన పేరుపై ఒక పీఠం ఏర్పాటు చేయాలని కార్వేటినగరం నివాసి, ద్రవిడ యూనివర్సిటీ మాజీ వీసీ అరుణాచలం, వేణుగోపాలస్వామి ఆలయంలో తొలిసారిగా సారంగపాణి ఫొటోను ప్రదర్శించారు. అనంతరం టీటీడీ ఈవోగా ఉన్న రమణాచారి స్థానిక ప్రజల కోరిక మేరకు వేణుగోపాలస్వామి ఆలయం ఆర్చి వద్ద సారంగపాణి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

చిత్తూరు కల్చరల్, మార్చి 7: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నగరంలోని పలు ఆలయాలను ముస్తాబు చేశారు. శుక్రవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో కాళభైరవ ట్రస్టు వ్యవస్థాపకులు టి. వెంకటేషన్ ఆధ్వర్యంలో అర్చకులు శివకుమార్ గురుకుల్ నాలుగు కాలాల పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఇరువారం నాగేంద్రస్వామి, రంగాచారి వీధి శ్రీవిశ్వేశ్వర(రాజుగుడి), కట్టమంచి కుళందేశ్వర, కొంగారెడ్డిపల్లె ఈశ్వరాలయాల్లో శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా లింగోద్భవ పూజలు, అభిషేకాలు, నిర్వహించనున్నారు. టీటీడీ కల్యాణ మండపంలో ఈశా ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు జరుగనున్నాయి. మహా శివరాత్రి సందర్భంగా ఉపవాసాలు, జాగరణలు, నదీ స్నానాలు నగరవాసులు నిర్వహించనున్నందున, నీవానది, ఎన్టీఆర్ జలాశయం, గంగినేని చెరువు, కట్టమంచి చెరువు, తిమ్మసానిపల్లె చెరువుల వద్ద ఎలాంటి ప్రమాదాలు చూటు చేసుకోకుండా అధికారులు పలు చర్యలు చేపట్టారు.

అరుదైన శస్త్ర చికిత్సతో వృద్ధుడికి కంటి చూపు

- అపోలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సతీష్, ఏవో రాంగోపాల్ రెడ్డి



వృద్ధుడికి ఆపరేషన్ చేస్తున్న వైద్యులు

చిత్తూరు రూరల్, మార్చి 7: చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో కష్టతరమైన కంటి ఆపరేషన్ చేసి ఓ వృద్ధుడికి చూపు తెప్పించినట్లు అపోలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సతీష్, ఏవో రాంగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుపతిలోని ఆస్పత్రుల్లోనే సాధ్యం కాని శస్త్ర చికిత్సను ఇక్కడ చేసి చూపించామని చెప్పారు. చిత్తూరు గిరింపేటకు చెందిన చంద్రశేఖర్(75)కు మెడ, నడుము కండరాల సమస్యతో పాటు కంటి చూపు కోల్పోయాడని తెలిపారు. చికిత్స కోసం ఆయన బంధువులు తిరుపతిలోని పలు ఆస్పత్రుల్లో చూపించినా, ప్రస్తుతం రోగి ఉన్న పరిస్థితిలో ఆపరేషన్ చేయలేమని డాక్టర్లు చెప్పారన్నారు. చివరకు చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి ఫిబ్రవరి 26వ తేదీన రోగి బంధువులు తీసుకువచ్చి అడ్మిట్ చేశారని తెలిపారు. అప్పటి నుంచి తమ పర్యవేక్షణలో ఉంచి గురువారం ఉదయం మూడు గంటలు శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతగా పూర్తి చేసినట్లు డాక్టర్ సతీష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయడానికి ఆయన శరీరం ఎంత మాత్రం సహకరించలేదన్నారు. అయితే చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో కూడా పెద్ద శస్త్ర చికిత్సలు చేయగలమని ప్రజలకు తెలియజేయడానికే ఈ ఆపరేషన్‌ను ఛాలెంజింగ్ తీసుకొని చేసినట్లు ఆయన వివరించారు. ఈ ఆపరేషన్‌లో మత్తు వైద్యులు రఘురామ్ పాల్గొన్నారు. వైద్యులకు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి పనులు ఎక్కువగా కల్పించండి

- ఐరాలలో తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ మోహన్

ఐరాల, మార్చి 7: ఉపాధి పనులలో కూలీలకు ఎక్కువ పనులు కల్పించాలని ఎంపీపీ మోహన్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో కూలీలు వలసలు పోకుండా ఉండేందుకు ఉపాధి పనులు ఎక్కువగా కల్పించాలన్నారు. ఎండలకు కూలీలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరే సమస్యలపై అధికారులు ఏమాత్రం చర్చించలేదు. ఎస్టీ దివ్యాంగులకు ట్రై సైకిళ్లను మంజూరు చేయన్నుట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. దివ్యాంగులు వారి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శుల ద్వారా పేర్లు నమోదుచేయించుకోవాలన్నారు. సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమకుమారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా నారీ శక్తి వందన్

చిత్తూరు కల్చరల్, మార్చి 7: కేంద్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి గాను ప్రవేశపెట్టిన పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఎన్నికల పరిశీలకులు చిట్టిబాబు అన్నారు. గురువారం స్థానిక పీవీకేఎన్ డిగ్రీ కళాశాలలో అంతార్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నారీ శక్తి వందన్ (మహిళా శక్తికి వందనం) కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జవనజ్యోతి మాట్లాడుతూ విద్యార్థినులు తమ హక్కుల సాధనకై అవగాహన ఏర్పరచు కోవాడానికి కళాశాలలే పట్టుకొమ్మలు అన్నారు. ఈ సందర్భంగా దేవరాణి, జ్యోతిశ్వరి, శ్రీవిద్యలను ఘనంగా సత్కరించారు. పోతుల రామ్మూర్తి, సిద్ద, బోంభద్ర, సునీల్‌కుమార్, మారా సాహెబ్, భానుప్రకాష్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

చిత్తూరు రూరల్, మార్చి 7: ప్రపంచంలో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని ఇన్‌చార్జ్ డీపీటీవో నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆర్టీసీ చిత్తూరు 2డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో కూడా మహిళలు కండక్టర్లుగా, డిపో మేనేజర్లుగా ఇలా అన్ని స్థానాల్లో వారి నైపుణ్యాన్ని చూపిస్తున్నారన్నారు. పీవీకేఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి, అడ్వకేట్ మేరీ, ఆర్టీసీ ఏవో లక్ష్మీ ప్రసాద్, పీవో షాజాద్, అసిస్టెంట్ మేనేజర్లు పావని, అల్తాఫ్, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల మహిళలు శ్రద్ధ వహించాలి

కార్వేటినగరం, మార్చి 7: మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ శృతిభాగ్యం పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో భాగంగా కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో మహిళా ఆరోగ్యం-సమాజ సేవలో పాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శృతి భాగ్యం మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మగవారితో పాటు సమానంగా అన్ని సేవా కార్యక్రమాల్లోనూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నంటున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీ నేత జగన్నాథరెడ్డి గుండెపోటుతో మృతి



నివాళులు అర్పిస్తున్న చిట్టిబాబు నాయుడు తదితరులు

గంగాధరనెల్లూరు, మార్చి 7: మండలంలోని వరత్తూరు పంచాయతీ దళవాయిపల్లెకు చెందిన మండల టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నేత జగన్నాథరెడ్డి (60) మృతిచెందారు. బుధవారం జగన్నాథరెడ్డి తన తల్లికి బట్టలుపెట్టి ఇంట్లో పూజలు చేయగా, రాత్రి గుడిలో నిద్రచేయడానికి సిద్దేశ్వరకొండకు వెళ్లారు. ఆయనకు గురువారం తెల్లవారుజామున గుండెలో నొప్పిగా ఉందని కుటుంబసభ్యులకు తెలపగా, వెంటనే చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు ఆయనను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గత కొన్నిరోజులుగా ఆయన కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. గురువారం దళవాయిపల్లెలో జగన్నాథరెడ్డి భౌతికకాయానికి పలువురు టీడీపీనేతలతో కలిసి రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి భీమనేని చిట్టిబాబునాయుడు, నాయకులు నిధి, స్వామిదాస్, వెంకటేష్, దేవసుందరం, జ్యోతిరెడ్డి, జ్యోతియాదవ్, కామసాని కోదండరెడ్డి, దేవరాజులు, నారాయణరెడ్డి, బాలచంద్రారెడ్డి, తులసిరెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

అక్రమ సంపాదనను కాపాడుకోవడానికే రాజకీయ నాయకుడి అవతారం

- విజయానంద రెడ్డిపై టీడీపీ నేతల ఆరోపణ

చిత్తూరు సిటీ, మార్చి 7: అక్రమ సంపాదనను కాపాడుకోవడానికే చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి రాజకీయ నాయకుడి అవతారమెత్తారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ ఆరోపించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయానందరెడ్డి ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ వందల కోట్లు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఇంతవరకు ఎలాంటి అవినీతి ఆరోపణలేని టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్‌ను విమర్శించే అర్హత విజయానంద రెడ్డికి లేదని చెప్పారు. జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్‌లలో ఆయనపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని గుర్తుచేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గురజాల జగన్మోహన్ జీజేఎం ఫౌండేషన్ ద్వారా చిత్తూరు నియోజకవర్గంలోని ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఇకనైనా వైసీపీ నేతలు గురజాలపై అసత్యప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నేతలు ఈశ్వర్, ప్రభు తేజ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులతో వైసీపీ అభ్యర్థి సమావేశం

చిత్తూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఆయన ప్రొటోకాల్ పదవి ఉన్న నేత కాదు. చిత్తూరు వైసీపీ అభ్యర్థి మాత్రమే. కానీ నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు పేరిట బుధవారం ప్రభుత్వ ఉద్యోగులతో చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. వీఆర్వోల సంఘం నేత ఒకరు, మరో వైద్యారోగ్య సంఘం నాయకుడు కలిసి ఈ కార్యక్రమానికి చిత్తూరులోని ఉద్యోగులకు ఫోన్లుచేసి పిలిపించారు. రాష్ట్ర జీఈఎఫ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అరవపాల్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని కోరారు. ఇలా ప్రభుత్వ ఉద్యోగులను పిలిపించి.. విజయానందరెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలా నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది.

కీలక రంగాల్లో పెరిగిన మహిళల భాగస్వామ్యం



మహిళకు కుట్టుమిషన్‌ను అందిస్తున్న ఎస్బీఐ రీజనల్ మేనేజర్

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 7: అన్ని కీలక రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నదని, మహిళలు ఆర్థికంగా గణనీయమైన పురోగతిని సాధించడం ద్వారా సమాజవికాసానికి దోహదపడుతున్నారని ఎస్బీఐ రీజనల్ మేనేజర్ సీహెచ్ శ్రీవాణి కిషోర్‌కుమార్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఎస్బీఐ ప్రాంతీయ కార్యాలయంలో 10 మంది మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని రంగాల్లో మహిళల ఆర్థికాభివృద్ధికి ఎస్బీఐ చేయూత ఇస్తున్నదని చెప్పారు. చీఫ్ మేనేజర్ (ఆపరేషన్) కె. రామారావు, మేనేజర్ (హెచ్‌ఆర్) జి. సతీష్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.